## విద్యార్థులు ఇష్టపడి చదివి.. ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

**- టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ వైకుంఠ ం జ్యోతి**

**ఆస్పరి,డిసెంబరు 5,ప్రభాతవార్త:**

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం ఇన్‌చార్జ్ జ్యోతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ప్రిన్సిపాల్ స్మారోన్ స్ట్రైలీ అధ్యక్షతన జరిగింది. ముందుగా విద్యార్థులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప




ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం జరిగిందన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలకు ప్రోత్సాహం ఇచ్చి బాగా చదివించుకోవాలన్నారు. విద్యార్థినీలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ వవెంకటేష్, సోసైటి చైర్మన్ రత్నమ్మ, కృష్ణ యాదవ్, మడల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, మార్కెట్ యార్డు డైరెక్టర్ సుదర్శన్, సోసైటి డైరెక్టర్లు సంజన్న, మల్లికార్జు, ఆలూరు బిజెపి ఇన్‌చార్జ్ దుమ్మ వెంకట్రాముడు, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ జీవన్‌కుమార్, కురువ కార్పోరేషన్ డడైరెక్టర్ ఉదయ్‌కుమార్, జనసేన మండల కన్వీనర్ అరవింద్, విద్యా కమిటీ చైర్మన్ వెంకటేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ వరదరాజులు, నర్సిరెడ్డి, వీరేష్, రాజ్‌కుమార్, రఘుయాదవ్, శ్రీనువాసులు, ఉచ్చిరప్ప యాదవ్, ఎంపిడివో గీతావాణి, సిఐ గంగాధర్, ఎంఈవోలు తిరుమలరావు, రాజేంద్రప్రసాద్, విద్యార్తినీలు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు కూటమి ప్రభుత్వం కృషి

**- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**

**- పండగ వాతావరణంలో పీఈఎం 3.0 కార్యక్రమం**

**గడివేముల, డిసెంబరు05, ప్రభాతవార్త;**

విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వరుసగా మూడోసారి నిర్వహిస్తున్న మెగా పీటీఎం కార్యక్రమంలో భాగంగా శుక్రవారంనాడు మండలకేంద్రమైన గడివేములలోని మోడల్ స్కూల్, కస్తూర్బా బాలికల పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎం 3.0 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హాజరయ్యారు. మొదటగా మోడల్ స్కూ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు ఎమ్మెల్యేకు గౌరవ వందనం తెలుపుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి చెందాలంటే సమాజమంతా భాగస్వామ్యం కావాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఈ మెగా పీటీఎం కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, విద్యార్థులు స్కూళ్లకు వెళ్తున్నారా లేక ఇంకెక్కడికైనా వెళ్తున్నారా అనే విషయాలను గమనించాలన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ దిలీప్‌కుమార్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బిడుదూరి సీతారామిరెడ్డి, పాఠశాల చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, ఎంఈఓ సుబ్బరామిరెడ్డి, బొల్లవరం మాజీ సర్పంచ్ సుభద్రమ్మ, ఎస్ఐ నాగార్జునరెడ్డి, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి.. ప్రాధాన్యత..!

- ఉపాధ్యాయులు-విద్యార్థులు-తల్లిదండ్రుల మధ్య సమన్వయానికి మెగా పీటీఎం-3.0
- జిల్లాలో పదవ తరగతి ఫలితాల మెరుగుదలకు 100 డేస్ యాక్షన్ ప్లాన్





**కర్నూలు, డిసెంబర్ 05, ప్రభాతవార్త :**

విద్యారంగానికి పెద్దపీట వేస్తూ, ఉపాధ్యాయులు - విద్యార్థులు - తల్లిదండ్రుల మధ్య సుస్థిర సమన్వయం కోసం రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్-3.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పీటీఎం-3.0 కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను కలెక్టర్ పరిశీలించారు. సేంద్రీయ వ్యవసాయం, రిచ్ విటమిన్ గార్డెన్, పునరుత్పాదక ఇంధన పార్క్, వాక్యూమ్ క్లీనర్ వంటి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలను వివరించిన తీరు ప్రశంసనీయం అని ఆమె అభినందించారు. నిత్య జీవితంలో ఈ ప్రాజెక్టుల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం బాల్య వివాహాల నివారణపై విద్యార్థులు ప్రదర్శించిన నాటికలను వీక్షించారు.

విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ తెలిపారు. తాను రోజుకు 14 గంటలు చదివి మెడిసిన్‌లో సీటు సాధించిన తర్వాత గ్రూప్-1లో విజయం సాధించి కలెక్టర్‌గా ఎదిగానని ఆమె గుర్తుచేశారు. విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు వచ్చినా చదువును విడిచిపెట్టరాదని, ఏ సబ్జెక్టు పట్ల భయం ఉంటే అదే సబ్జెక్టులో మరింత సాధన చేసి పట్టు సాధించాలని సూచించారు. బలహీనతను అవకాశంగా మార్చుకుంటే ఏ విషయానికైనా మాస్టర్ కావడం సాధ్యమని ఆమె చెప్పారు. పిల్లలు ఎల్లప్పుడూ సానుకూల ఆలోచనలతో ఉండాలని, ఇతరులకు సహాయం చేసే





మనస్తత్వం పెంపొందించుకోవాలని, తల్లిదండ్రులు పిల్లల విద్యాభ్యాసంపై నిరంతర శ్రద్ధ చూపాలని ఆమె సూచించారు.

జిల్లాలో పదవ తరగతి ఫలితాల మెరుగుదల కోసం రేపటి నుంచే 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజూ సబ్జెక్ట్ బోధన అనంతరం 20 మార్కుల పరీక్షలు నిర్వహించి, సాయంత్రం 5 గంటలలోపు స్కాన్ చేసి జిల్లా కేంద్రానికి అప్‌లోడ్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరు, బోధన-అభ్యసన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. తరువాత కలెక్టర్ అధికారులు, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు జిల్లా విద్యాశాఖాధికారి, మండల విద్యాశాఖాధికారి, పాఠశాల హెడ్మాస్టర్ విద్యా అభివృద్ధి, 100 రోజుల యాక్షన్ ప్లాన్‌పై వివరాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, స్టేట్ ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ నాగమణి, మండల విద్యాశాఖాధికారి వనజ, తహశీల్దార్ ఆంజనేయులు, పాఠశాల చైర్మన్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి భవిష్యత్తు ఎంచుకోవాలి

**-ఎమ్మెల్యే బుడ్డా**




**మహానంది, డిసెంబరు 5, ప్రభాతవార్తః**

విద్యారు ్థల ఉజ్వల భవిష్యత్తుకోసం బాగ చదువుకోవాలని శ్రీశైలం నియోజకవర్గ ఎమె ్మల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్ ్స కార్యక్రమాన్ని మహానంది మండలంలోని అన్ని పాఠశాలల్లో పండుగలా నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం తిమ్మాపురం మోడల్ స్కూల్ నందు నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు మార్గదర్శకాలు రూపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయసాధనలు నేరవేర్చాలని తెలిపారు. ఈకార్య క్రమంలో కెసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, ఎంపీడివో మహబూబ్ దౌలా, ఎంఈవో సుబ్బరామయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, మండల పార్టీ కన్వీనర్ కంచర్ల శివశంకర్‌చౌదరి, క్లస్టర్ ఇంచార్జీ నరాల చంద్రమౌలీశ్వర్‌రెడ్డి, టీడీపీ నాయకులు మహానందిదేవస్థానం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కైలాస్ ఉమాదేవి, మహేశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# బడి పిల్లలా.. పని పిల్లలా..!

**- విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తున్న ఉపాధ్యాయులు**

**నేటి బాల బాలికలే రేపటి పౌరులు నానాటికి సూక్తి. పాఠశాలలో మంచి విద్యాబోధన నేర్చుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసి అందులో ఎంతోమంది ఉపాధ్యాయులను నియమించి లక్షల వ్యయంతో విద్యార్థిని విద్యార్థులకు విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత విద్యతో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఎంతో ఆశతో ఆశయంతో తమ కష్టాలు ఎన్ని ఉన్నా పిల్లలను చదివిస్తున్నారు. విద్యను అందించాల్సిన ఉపాధ్యాయులు అందుకు విరుద్ధంగా నందవరం కస్తూరిబా బాలికల పాఠశాల నందు వినయంతో విద్యను నేర్చుకోవాల్సిన పసికందులను ఉపాధ్యాయులను వెట్టిచాకిరి చేయిస్తున్నారు.**

**నందవరం, డిసెంబరు 5, ప్రభాతవార్తః**

ప్రభుత్వం ఆ పాఠశాలకు ఒక అటెండర్, ఇద్దరు వాచ్ మెన్‌లను, నలుగులు వంట చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇంత మంది మెనూ ఉన్న కస్తూరిబా పాఠశాల నందు బాలికలను నిత్యం ఏదోఒకపని చేయిస్తున్నట్లు వినికిడి. బాలికల తల్లిదండ్రులు తమ పిల్లలు బడి పిల్లలా..లేక పని పిల్లలా అని అశ్చర్యపోయారు. అక్కడికి వచ్చిన విద్యార్థి నీయుల తల్లి దండ్రులు ఉపాధ్యాయుల పిల్లలు అయితే ఈవిధంగా వెట్టిచాకిరి చేయిస్తారా అని తమలోతామే ప్రశ్నించుకున్నారు. ఈవిషయం ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్తె తమ పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తారని భయంతో ఉపాధ్యాయులను ప్రశ్నించలేక తమతో తాము బాధపడుతూ ఉండిపోయారు. ఇంత జరుగుతున్నా ఆ ప్రభుత్వ పాఠశాల వైపు విద్యా శాఖాధికారులు కన్నెత్తి కూడ చూడడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా కస్తూరిబాలో వెట్టి చాకిరి చేయిస్తున్న ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**మండల విద్యాధికారి వివరణః** సమాచారం కొరకు విద్యాధికారి గోవిందును చరవాణి ద్వారా వివరణ కోరగా నేను బస్సులో వెళ్తున ్న రేపు వస్తా మీకు అప్పుడు వివరంగా చెబుతా అని సమాధానం వెల్లడించారు. కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్‌ను వార్త ప్రతినిధి వివరణ కోరగా మా పాఠశాల నందు ఈరోజు అటెండర్లు, వాచ్‌మెన్లు రానందున పిల్లలతో నీళ్లు బిందెలతో మోయించామని తెలిపారు.

## కర్నూలు టూ బళ్ళారి హైవే ఏర్పాటు చేయాలి

**: ఎన్.హెచ్.ఏ.ఐ చైర్మన్ ను కోరిన ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు డిసెంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి :**

కర్నూలు టూ బళ్ళారి హైవే ఏర్పాటు చేయాలని భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్.హెచ్.ఏ.ఐ) చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ ను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు... పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ, ఢిల్లీలోని ఎన్.హెచ్.ఏ.ఐ కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం సమర్పించారు...ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలను అనుసంధానించే కర్నూలు బళ్ళారి హైవే ఏర్పాటైతే వాణిజ్యం, పర్యాటకం, ప్రాంతీయ అభివృద్ధికి దోహదం చేస్తుందని వివరించారు..హైవే ఏర్పాటు పై చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ నాగరాజు తెలిపారు...



## విద్యాజ్ఞానంతో విద్యార్థులు ఉన్నతస్థితికి : జిల్లా కలెక్టర్

**చాగలమర్రి, డిసెంబరు 5, ప్రభాతవార్తః**

మంచి విద్య జ్ఞానంతోనే విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకుంటారని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గౌస్ మోద్దిన్ కలెక్టర్‌ను ఆహ్ ్వనించారు. భారత స్వాతంత్ర్యం రాకముందు పాఠశాల స్థాపించబడిందని పూర్వ పరాలు పరిశీలించినట్లయితే పాఠశాల గొప్ప చరిత్ర కలిగివుందని వివరించారు. పాఠశాలలోఎందరో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తల్ల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమాజం గర్వించే విధంగా అంకుటిత దీక్షతో విశ్లేషనాత్మకంగా విద్యను అందించాలన్నారు. పాఠశాలలో 35 తరగతి గదులు కలిగి 35 మంది ఉపాధ్యాయులు, 44 మంది నాన్ టీచింగ్ సిబ్బందితో పాటు 975 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్యతో పాటు మానసికంగా శారీరకంగా అభివృద్ధి చెందాలంటే క్రీడలు కూడ అవసరమన్నారు. క్రీడల్లో ప్రతిభ చాటడం, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొనడం విశేషం అన్నారు. జిల్లాలో మొదట




బేతంచెర్ల, రెండవ సమావేశం వెలుగోడు, మూడవ సమావేశం చాగలమర్రి ప్రభుత్వ పాఠశాలకు రావడం జరిగిందన్నారు. శ్రీకాకుళం జిల్లా మారుమూల గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించి మంచి విద్యను అభ్యసించి ఉన్నతసా ్థయికి చేరుకోవడం మొట్టమొదట ప్రభుత్వ పాఠశాల విద్యకు పునాదివేసిందన్నారు. విద్యలో ప్రతిభచాటాలంటే ఒక లక్ష్యంతో పట్టుదలతో ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. జిల్లాలో 1962 ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలుండగా అందులో అందులో 1336 ప్రభుత్వ పాఠశాలలున్నాయన్నారు. ఈపాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. మధ్యాహ్నభోజనంలో రాయలసీమ ప్రాంతాలకనుగుణంగా వంటలు తయారుచేయబడు వాటిని మెను ప్రకారం అందించడం జరుగుతుందన్నారు. బాల్యవివాహాలను ప్రోత్సహించినా కేసులు తప్పవన్నారు. 18 సంవత ్సరాలు నిండిన తరువాత వివాహాలు చేయాలన్నారు. విద్యార్థులను, గ్రామ పెద్దలను, పాఠశాలకు సహరించిన వారిని ఆహ్వానించడం జరిగిందని 605 మందికి తల్లికి వందనం నగదును అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు వీరభద్రుడు జిల్లా కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో టిడిపీ బీసీసెల్ స్పోక్ పర్సన్ చల్లా నాగరాజు యాదవ్, కొలిమి ఉశేన్, వలి, మాబు షరీఫ్, మాబు వలి, హానీఫ్, బాష, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డుల సంక్షేమమే.. ముఖ్యం

**: అమీలియో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన.. కర్నూలు జిల్లా ఎస్పీ**





**కర్నూలు డిసెంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి:**

హోంగార్డుల సంక్షేమమే ముఖ్యమని , ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. 63 వ హోంగార్డు రైజింగ్ డే సంధర్భంగా భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు అమీలియో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. హోంగార్డు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి డాక్టర్లు తగిన సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాతో మాట్లాడుతూ.. హోంగార్డులకు, హోంగార్డు కుటుంబాలకు అమీలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో 10 మంది డాక్టర్లతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయించడం జరిగిందన్నారు. ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యాన్సర్ , గైనకాలజీ, పాప్ స్మియర్, బిపి, షుగర్, ఈ సి జి, 2 డి ఏకో కార్డియాలజీ, హిమో గ్లోబిన్ టెస్ట్ వంటి తదితర ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారు తమ విధులను బాగా నిర్వహించవచ్చున్నారు. వైద్యుల బృందాన్ని అభినందిస్తున్నామన్నారు. కర్నూలు అమీలియో హాస్పిటల్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ... జబ్బులు ఏమైనా ఉంటే ఆరోగ్య భద్రత స్కీమ్ క్రింద వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవచ్చున్నారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి ఎక్కువగా వస్తుందన్నారు. పంట పొలాలలో పని చేసే రైతులకు పురుగు కుట్టినప్పుడు జ్వరం ఎక్కువగా వస్తుందన్నారు. జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అమీలియో హాస్పిటల్ వైద్యుల బృందాన్ని శాలువ, మెమెంటోలతో జిల్లా ఎస్పీ సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి , అమీలియో హాస్పిటల్ డాక్టర్లు, హోంగార్డు ఆర్ ఐ పోతలరాజు , జావేద్, నారాయణ, ఆర్ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## శివరాత్రి ఏర్పాట్లపై ప్రాథమిక సమావేశం

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబరు05, ప్రభాతవార్త :**



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పిబ్రవరి 08వ తేది నుండి 18వ తేది వరకు 11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారంనాడు ఈవో ఎం.శ్రీనివాసరావు దేవస్థానం యూనిట్ అధికారులు,ఇంజనీరింగ్ అధికారులు, పర్యవేక్షకులు,మరియు వైధిక కమిటీతో ప్రాథమిక సమవేశాన్ని నిర్వహించారు. ముందుగా గత సంవత్సరపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రూపోందించిన డాక్యుమెంటరీ ప్రదర్శించబడింది.తదుపరి ఈవో ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం,ధర్మకర్తల మండలి సహయ సహకారాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అందరు కృషి చేయాలని సూచించారు.ప్రతి ఒక్క ఉధ్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధవహించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకోని ఏర్పాట్లకు సిద్ధం కావాలన్నారు.గత ఏడాది కంటే ఈ ఏడాది భక్తులు పెరిగే అవకాశం ఉందన్నారు.అన్ని ఏర్పాట్లు కూడా ముందస్తుగా పూర్తికావడం తప్పనిసరిగా చేయాలని అన్నారు.విబాగాల వారిగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబందించిన అంశాలను గురించి కూలంకుషంగా చర్చించారు.



# ఘనంగా..మెగా తల్లీదండ్రుల దినోత్సవ వేడుకలు..!



**కోడుమూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త ః** కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలల్లో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిన మెగా తల్లీదండ్రుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర,బాలికల పాఠశాలల్లో పెరెంట్స్‌డే వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. అదే విధంగా మండలంలోని లద్దగిరి,అమడగుంట్ల,పులకుర్తి ,ప్యాలకుర్తి గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పెరెంట్స్ డే వేడుకలు ఎంతో అలరించాయి. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నిర్వహిస్తున్న పేరేంట్స్‌డే వేడుకలు వారికి దోహదపడ్డాయి. స్థానిక ప్రత్యేక పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాంలో గ్రామ సర్పంచ్ భాగ్యరత్న,ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయలు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.సి రాముడు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు, ఆయా గ్రామాల నుంచి ఇక్కడి పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లీదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధికారులు, అద్యాపక బృందం మాట్లాడారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్న మెగా పెనేంట్స్‌డే వేడుకలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పాఠశాలల్లో చదువు కంటే గురువును గౌరవించడమే ఎంతో గొప్పదని గుర్తు చేశారు. అంతే గాక క్రమ శిక్షణ కూడా ఎంతో అవసరమని, అప్పుడే విద్యార్థులు చదువులో రాణిస్తారని ఉద్బోదించారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులు ఆట,పాటలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటి అధ్యక్షులు ధర్మరాజు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గంగాధర్ నాయుడు, స్థానిక మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు బి.ఎల్లప్ప నాయుడు,రిటైర్డు ప్రధానోపాద్యాయులు తైమూర్‌భాష, పాఠశాల కోఆపెప్టడ్ మెంబర్స్ ఇంతియాజ్, నిహార్‌భాష, పాఠశాల అద్యాపక బృందం రాజరాజేశ్వరీ, అనిత, ఎల్లయ్య, క్రిష్ణమూర్తి, సోమశేఖర్, గౌరమ్మ, వీరూపాక్షమ్మ, ఆదాం, షఫీ, అల్లా, ఉస్మాన్ సాహెబ్, ఎల్లారెడ్డి, రత్నానాయక్, శ్రీనివాసరెడ్డి, ప్రసన్న, అరుణ, షాహీదా, లక్ష్మీదేవి, జరీనాబేగం, తిరుమలరెడ్డి, కిశోర్, సురేంద్ర నాయుడు, కిశోర్, నవినేపాటి, సలోమి, సౌందర్య శిల్ప, వీరప్రసాద్, విజయలక్ష్మీ, బషీర్‌ఖాన్, మోహినిలత, బోదనేతర సిబ్బంది క్రిష్ణమోహన్, పుల్లయ్య, కుమార్ నాయుడు, రవి, మునీంద్ర, క్లష్టర్ సిఆర్ఎంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నా మన్నించు



**మహానంది, డిసెంబరు 5, ప్రభాతవార్తః** తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా తెలిసేలా చేసిన అన్నగారికి మన వాళ్ల ఇచ్చిన స్థానం, చూసిన వారందరు నోరెళ్ళబెట్టారు. నంద్యాల జిల్లా మహానంది మండల కేంద్రమైన తిమ్మాపురం మోడల్ పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు చిత్రపటాన్ని ఎందుకు పనికిరాని చెత్తమధ్యలో పాడేయడం తెలుగుతమ్ముళ్ల మనోవేధనకు గురయ్యారు. ఆయన స్థాపించిన పార్టీ అధికారంలో వుండగానే ఆయన చిత్రపటాన్ని ఇలా ఉంచి అవమానించడం పట్ల తెలుగుతము ్మళ్ల అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు తల్లిదండ్రులే తొలి గురువులు



**నందికొట్కూరు,డిసెంబరు 5,ప్రభాతవార్త:** విద్యార్థుల బంగారు భవిషత్‌కు తల్లిదండ్రులే తొలి గురువులని విద్యాకమిటీ చైర్మన్లు, ఎంఈవోలు అన్నారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పేరెంట్స్ మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఓ పండుగ వాతావరణంలో జరిగింది. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విజయవంతంగా ఆటలపాటలతో పిల్లల(విద్యార్థుల) పట్ల తల్లిదండ్రుల భాధ్యత ఎంత అనే విష యాలపై చర్చించి తమ వంతుగా ఏమి చేయాలో వారు వివరించారు. తల్లిదండ్రుల భాగస్వామ్య మంతోనే పాఠశాల అభివృద్ధి చెందుతాయని వక్తలు తెలిపారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్ట పరచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రం గా కృషి చేస్తు ఓ మోడల్ విద్యావ్యవస్థను నెలకొల్పేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని వక్తలు కొని యాడారు. చదువులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు, సమాజంలో జరుగు తున్న సంఘటనలపై ఆలోచించేలా, తమ జీవితానికి పునాదిని ఎలానిర్మించుకోవాలో వారికి తెలియ జేయాల్సిన అవసర ఎంతైన ఉందని వక్తలు, తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేం ద్రనాథ్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి



**నందికొట్కూరు,డిసెంబరు 5,ప్రభాతవార్త:** ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయంతం చేయాలని నందికొట్కూరు జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య తెలిపారు. శుక్రవారం కోర్టు ఆవరణంలో భార్ అసోసియేషన్ న్యాయవాదులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జడ్జి మాట్లాడుతు సివిల్ కేసులలో కక్షిదారులకు అవగాహన కల్పించి అప్పీలు లేని అంతిమ తీర్పును పొందవచ్చుని, ప్రామిసరీ నోట్లు ఎన్.యాక్ట్ కేసులు, ఈ.పి.కేసులు, రాజీ అయ్యే ఇతర సివిల్ మరియు క్రిమినల్ తగాదాలలో లోక్ అదాలత్ రాజీ పడవచ్చని జడ్జి తెలిపారు. ఇందుకు న్యాయవాదులందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేసన్ ప్రసిడెంట్ వి.శరభయ్య, ఏజిపి మహేశ్వరుడు, ఏపిపి సుష్మిత, సీనియర్ మరియు జూనియర న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు కష్టంపడకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణతసాధించాలి





**పగిద్యాల, డిశంబరు 5,ప్రభాతవార్త :** విద్యార్థినీ విద్యార్థులు కష్టపడకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలనీ ఎంఈఓ పి.సుభాన్ అన్నారు. శుక్రవారం లక్ష్మాపురం అంచవద్ద ఉన్నఅంబేద్కర్ బాలికల గురుకుల బాలికల పాఠశాలలో మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయులు సమావేశం ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ పి.సుభాన్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు కష్టపడకుండా ఇష్టంతో చదివి ఉన్నత విద్యావంతులుగా రాణించి పాఠశాలకు, టీచర్స్‌కు, గ్రామానికి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకుని రావాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దవలసిన బాధ్యత టీచర్స్‌కు ఎంతవుందో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఎలా చదువుతున్నారో చూడవలసిన బాధ్యత అంతేవుందనీ ఎంఈఓ పి.సుభాన్ అన్నారు. పగిద్యాల జెడ్పీపాఠశాలలో హెచ్ఎం మధుసూధనరావు అధ్యక్షతన టీచర్ల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది, ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం మెగా టీచర్సు, తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థుల కోలాటం అందరిని అలరించింది. కస్తూర్బా బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీమతి ఉష అధ్యక్షతన టీచర్ల, తల్ల్లిద ండ్రుల ఆత్మీయ సమ్మేళన కార్యాక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, శ్రీమతి ఉఫ మాట్లాడుతూ విద్యార్థినీల అభివృద్ధికు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమనీఅన్నారు. 7వతరగతి చదువుతున్న మదుమతి కుండపై భరత వేగమున అనే పాటకు వేసిన నృత్యం అలరించింది. కొత్త పాలమర్రి పాఠశాలో టీచర్స్,తల్లిదండ్రుల ఆత్మీయ సంమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంఈఓ -2 యర్రం మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, పగిద్యాల, ప్రాతకోట జెడ్పీపాఠశాలలతో పాటు లక్ష్మాపురం ప్రాథమికోన్నత పాఠశాల, ఉర్దూపాఠశాల, ఏపి మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన టీచర్ల, తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. బీరవోలు ప్రాథమిక హెచ్ఎం వేదవ్యాస్ అధ్యక్షతన జరిగిరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పీటీసి బిచ్చన్న, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# నేల ఆరోగ్య, పరిరక్షణ, సామాజిక బాధ్యతగా తీసుకోవాలి




**బనగానపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్తః** నేల సంరక్షణను ప్రతిరైతు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని భూసార శాస్త్రవేత్తలు తెలిపారు. శుక్రవారం పట్టణశివారు గుత్తిరోడ్డులో వున్న యాగంటి పల్లె కృషి విజ్ఞానం కేం ద్రం నందు ప్రపంచ మృతికదినోత్సవం ఆరోగ్యమైన నగరాల కొరకు ఆరోగ్యమైన నేలలు అనే ఇతివృత్తంతో డా. ధనలక్ష్మీ అధ్యక్షతన వహించారు. డా.ధనలక్ష్మీ మాట్లాడుతూ రసాయన వ్యవసాయం వల్ల భూమిలో సూక్ష్మ జీవుల శాతం పడిపోయిందని భవిష్యత్తులో నేలలుపూర్తిగా నిస్సారం అవుతాయని రైతులు మేల్కొని భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం చేపట్టాలని ఆమె సూచించారు. ప్రకృతి వ్యవసాయం నంద్యాల వారు పాల్గొని పంటమార్పిడి చేస్తు నేలను 365 రోజులు వివిధ పంటలతో కప్పి ఉంచాలని దీని వల్ల నేలలో సూక్ష్మశాతం పెంచగలమని శ్రీనివాసులు సూచించారు. మొక్క జొన్న పంట వ్యర్థాలు కాల్చకుండ కర్బనశాతం పెంచుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం మన ఆహారం పోషకాలు తక్కువగా ఉన్నట్లు దానికి కారణం రసాయన వ్యవసాయం అని రైతులు కుటుంబ ఆహార అవసరాకైన ప్రకృతి వ్యవసాయం పండించాలని శ్రీనివాసులు సూచించారు. శాస్త్రవేత్తలు భూసార పరీక్షకు మట్టితీసే విధానాన్ని భూసారపరీక్షల అధారంగా ఎరువుల యాజమాన్యంపై భూసార పరీక్షల ఫలితాలు రైతులకు అందజేశారు. భూసార శాస్త్రవేత్త రమణయ్య, సొసైటి అడ్మిస్ట్రేషన్ అధికారి సురేష్‌కుమార్, కెవికె శాస్త్రవేత్తలు సుధాకర్, బాలరాజు, రైతులు పాల్గొన్నారు.

# రచ్చుమర్రిలో మెగా పీటీఎం కార్యక్రమం



**మంత్రాలయం, డిసెంబరు 5, ప్రభాతవార్త;** మండలంలోని రచ్చుమర్రి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఎస్‌డబ్ల్యూ)లో మెగా పీటీఎం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, ఎస్ఎంసీ చైర్మన్ బొజ్జప్ప, వైస్ చైర్మన్ సంగటి పవిత్ర, గ్రామపెద్దలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల హెచ్ఎం ప్రాణేశాఆచారి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అనేక రకాల సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ చదువుకుని వృద్ధిలోకి రావాలని, పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు చేయూతనివ్వాలని కోరారు.

# అంగవైకల్యం శరీరానికే.. సంకల్పానికి కాదు



**తుగ్గలి,డిసెంబరు 5,ప్రభాతవార్త:** అంగ వైకల్యం శరీరానికేనని ...మనుషుల సంకల్పానికి కాదని ఎంపిడివో విశ్వమోహన్, సెక్రెడ్ డైరెక్టర్ సిసి తిమ్మప్ప అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలిలో వెన్నెల వికలాంగుల మండల సమైఖ్య ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటి ఎంపిడివో ప్రసాద్, ఆర్డీటి ఏటిపి ధనుంజయ్, వెలుగు హెచ్డి సిసి ఆంజ నేయులు, పద్మావతి, సెక్రటరీ సీనియర్ టెక్నిషియన్ ఆదిశేషయ్య హాజరయ్యారు. ఈ సందర్భగా సెక్రటరీ డైరెక్టర్ సిసి మాట్లాడుతు విభిన్న ప్రతిభావంతులకు తగిన గుర్తింపు ఇస్తే అధ్భుతాలు సృష్టిస్తారని, సమాజం విభిన్న ప్రతిభావంతులకు ఇవ్వాల్సింది జాలీ, కరుణ, కాదని సమాన అవకాశాలు ఇవ్వాలని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు అందరూ ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి తమ హాక్కులను పొందాలన్నారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు రాష్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏడు వరాలు ప్రకటించడంతో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు సి.ఎం.చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల సమైఖ్య అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, చంద్ర, హానుమంతప్ప, గోవిందరాజులు, ఏరియా కో-ఆర్డినేటర్ రామాంజనేయులు, మండల కో-ఆర్డినేటర్ ్స ప్రసన్నరాణి, ఆస్పరి వీరశేఖర్, ఆలూరు విశ్వనాథ్, స్పీచ్ థెరఫిస్టు జూనియర్ టెక్నిషియన్ రవినాయక్, స్పోర్ట్స్ మన రామాంజనేయులు, నాగశేషమ్మ పాల్గొన్నారు.

# బాలల భవిషత్తుకు బడివైపు ఒక అడుగు



**పత్తికొండ,డిసెంబరు 5,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిషత్తును దృష్టిలో పెట్టుకొని బాలల భవిషత్తుకు బడివైపు ఒక అడుగు నినాదంతో నేడు మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 కార్యక్రమమును నిర్వ హించాలని ఆదేశించింది. అందులో భాగంగా శుక్రవారం పత్తికొండ పట్టణం రాజీవ్‌నగర్ ప్రాథమిక పాఠ శాలలో ప్రధానోపాధ్యాయుడు నీలకంఠ ఉపాధ్యాయ బృందం ఆధవ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు.. ఉపాధ్యాయ ఆత్మీయ సమావేశం 3.0 నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం అంధించే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులచే పద్య రత్నాలు పలికించారు. విద్యార్థులచే రోలీ..పోలీ అనే నృత్యమును తల్లిదండ్రుల ఎదుట నిర్వహించారు. ఎస్ఎంసి చైర్మన్ పెద్దయ్య,స్తానిక పెద్దలు శ్రీరాములు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలపై విజిలెన్స్ అధికారుల విస్తృత తనిఖీలు



**పత్తికొండ,డిసెంబరు 5,ప్రభాతవార్త:** పత్తికొండ మండల పరిధిలోని కోతిరాళ్ళ, చిన్నహులిక్తి, దేవనబండ గ్రామాలలో శుక్రవారం విజిలెన్స్ అధికారులు విస్తృత అకస్మిక తనిఖీలు చేశారు. విజిలెన ్స ఎస్సై వెంకటప్రసాద్ స్టాక్ పాయింట్‌ను, రికార్డులను పరివీలించారు. చిన్నహుల్తి గ్రామంలో నాలుగు కేజీల చక్కెర పట్టుకున్నారు. దేవనబండ గ్రామంలో జొన్నలు, బియ్యం తేడా ఉన్నట్లు గుర్తించారు. డీలర్లు చౌకదుకాణాల్లో డబ్బాలు పెట్టి తుకాలలో మోసాలు చేస్తున్నట్లు గుర్తించి వినియోగదారులకు మోసం చేస్తున్నారని విచారణలో తేలిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మల్లేశ్వరి పాల్గొన్నారు.

# విద్యార్థులకు తొలిగురులు తల్లిదండ్రులే



**తుగ్గలి,డిసెంబరు 5,ప్రభాతవార్త:** విద్యార్థులకు తొలగురువులు తల్లిదండ్రులేనని వారి అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విద్యా కమిటీ చైర్మన్ మీదే రవి, ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిది లోని జొన్నగిరి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యా కమిటీ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హిరనారాయణ, రాంమోహాన్ ల ఆధవ్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతు తల్లిదండ్రుల భాగస్వామ్యమంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమన్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ ఒక పండుగ వాతావరణంలో చేసు కోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యా వ్యవస్థను మెరుగు పరచాలని సి.ఎం.చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ తమ ఆలోచన విధానాలతో రాష్ట్రంలో మోడల్ విద్య వ్యవస్థను ఏరర్పాటు చేస్తుందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలను ఉపాధ్యాయులు నేర్పించా లన్నారు. విద్యార్థులు పునాది నుంచే సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. అనంతరం పాఠశాలలో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన విద్యార్థులకు మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంంత రఘు వారికి నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ రమేష్, ఎంపిటిసి ఎర్రనాగప్ప, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంటూరు టిడిపి సీనియర్ నాయకుడు బాలన్న,మీసాల శేఖర్, బలరాముడు, సోమశేఖర్, జై చంద్ర,ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్తినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ప్రభుత్వం కృషి



**ఆదోనిటౌన్, డిసెంబరు05, ప్రభాతవార్త;** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి పేర్కొన్నారు. ఆదోని పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీలోని పురపాలక ఉన్నత పాఠశాలలో మెగా పీటీఎం 3.0 కార్యక్రమాన్ని హెచ్ఎం రవి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి, మున్సిపల్ కమిషనర్ నాసీర్ హాజరయ్యారు. రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయుల గొపప్తనం, ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనం గురించి వివరించారు. అనంతరం మధ్యాహ్న భోజనం చేశారు. వేద వ్యాసచార్ నాగరాజు, పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున, ఉపాధ్యాయులు జి.వీరచంద్రయాదవ్, గిడ్డారెడ్డి, శ్రీనివాసులు, శ్రీరాములు, నిర్మల, మహేశ్వరి, చక్రపాణి, బ్రహ్మానందరెడ్డి, రామంజి, భార్గవి, తులసి, రామంజి, శివ పాల్గొన్నారు.

**- ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో....**

ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ మురళీమోహన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ వాణిజ్య శాస్త్రం అధ్యాపకులు ప్రకాష్‌రావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువు, క్రమశిక్షణ, సమయ వినియోగం, పరీక్షల సిద్ధపాటు విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బాలస్వామి, రాంకిన్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**- నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో....**

పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఏపీ బెస్త సంక్షేమ సంఘం అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఫయాజుద్దీన్, ఎస్ఎంసీ చైర్మన్ ఉరుకుంద, సీనియర్ నాయకులు సతీష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో విధ్యుత్ సమస్యను పరిష్కారించాలి



**నందికొట్కూరు,డిసెంబరు 5,ప్రభాతవార్త:** మున్సిపాల్టి పరిధిలోని జగనన్న కాలనీలో నెలకొన్న విధ్యుత్ సమస్యతో పలు సమస్యలు పరిష్కారించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జగనన్న కాలనీలో విధ్యుత్ సమస్యను పరిష్కారించాలని విధ్యుత్ డిఈఈ కార్యాలయానికి, ఏఈ కార్యాలయానికి సిపిఎం నాయకులు వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్ళగా మధ్యాహ్నం 12 గంటలు అయిన సంభంధిత అధికారులు ఎవరు లేరని వారు నిరసన తెలిపి గేటుకు వినతి పత్రాన్ని అతికించారు. అనంతరం నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతు జగనన్న కాలనీలో దాదాపు 2500 మందికి పక్కా గృహాలు మంజూరు చేసిందని అయితే కనీస మౌలిక వసతులు నీరు, విధ్యుత్, రోడ్లు వేయలేదని, విద్యుత్ అంతరాయంతో 15 రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కావున ఇప్పటికైన సంభంధిత అధికారులు, పాలకులు స్పందించి వెంటను జగనన్న కాలనీలోని సమస్యలు పరిష్కారించాలని లేని పక్షంలో ఆంధోళనలు చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, స్తానికులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం విద్యను మరింత ముందుకు నడిపిస్తుంది



**రుద్రవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్తః** పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయుల సమ్మేళనం అటు విద్యార్థులకు ఇటు ఉపాధ్యాయులకు విద్యను ముందుకు నడిపిస్తుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, కస్తూరిబా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి ఆదర్శపాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రజనిదేవిలు అన్నారు. శుక్రవారం మండలంలోని అయా ప్రాథమిక పాఠశాలల్లో తల్లిదం డ్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యారు ్థల ప్రవర్తన విద్యలో వారి ఎదుగుదల హాజరులను చదివి తల్ల్లిదండ్రులకు వినిపించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ దోని అల్ ఫ్రెడ్, ఎంపీడివో భాగ్యలక్ష్మీ, మండల స్పెషల్ అధికారి రెహమాన్, టీడీపీ మండల నాయకులు ఎల్వి రంగనాయకులు శెట్టి, అల్లడి చంద్రశేఖర్ యాదవ్, బొప్పా యువరాజు, విద్యార్థులు విద్యలోరాణించాలంటే ఉపాధ్యాయుల కృషియే కాకుండా తల్లిదండ్రుల కృషి ఎంతో ప్రాముఖ్యతన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఎంతో ఆకర్షించాయి. ఈకార్యక్రమంలో అయా పాఠశాలల చైర్మన్‌లు వైస్ చైర మ్రన్‌లు, ఉపాధ్యాయుల బృందం తల్లిద ంద్రులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరం



**కొత్తపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్తః** అన్యాయాలను అక్రమాలను నుంచి కాపాడుకునేందుకు భారత రాజ్యాంగం అనేక హక్కులు రక్షణ కల్పించిందని ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కల్పించాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ విద్యార్థులకు వివరించారు. ఆయన శుక్రవారం మండల కేంద్రలోని కస్తూరిబాగాంధీ పాఠశాల నందు ఎస్ఐ జయశేఖర్ అధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. డిఎస్పీ మాట్లాడుతూ బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. 14 నుంచి 18 సంవత ్సరాల పిల్లలు అన్నితెలుసు అనే భావనతో ఉంటారని ఇది సరికాదన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పె విషయాలు గ్రహించాలని మంచి ప్రవర్తన కలిగిన విద్యార్థులు లక్ష్యాలు సాధించగలరన్నారు. విద్యార్థులు, మహిళలు ప్రయాణాల్లో గానీ, నివాస ప్రాంతాల్లో ఇబ్బందులు పడితే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసులు రక్షణ కల్పించి సహాయం చేస్తారన్నారు. ఫోక్సో చట్టం సమాచారహక్కు చట్టం సైబర్‌నేరాల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఇతరులుచేసే పనులను బట్టి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తెలుసుకొని అటువంటి వారికి దూరంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణబాయి, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ వేడుకలు



**ఆత్మకూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్తః** చెంచు గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు నాణ్యమైన విద్యా బోధన అందించే విధంగా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబమ్మ తెలిపారు.శుక్రవారం ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాని పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి, వీటిడిఏ అధ్యక్షులు వీరన్న ఎస్ ఎం సి. చైర్మన్ మాషమ్మ ల కు ఉపాధ్యాయురాలు పూల పుష్పాలతో ఘన స్వాగతం పలికారు. విద్యార్థిని తల్లిదండ్రులు ఆశ్రమ పాఠశాలలో తమ పిల్లలు నేర్చుకున్న పాఠాలు సాంస్కృతిక కార్యక్రమాలు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినిలకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువు నేర్చుకునే విద్యార్థినులకు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని గుర్తు చేశారు. చదువుతోపాటు విద్యార్థినిలు క్రమశిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గుర్తు చేశారు డొక్కా సీతమ్మ ఆహార పథకం క్రింద ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థినిలకు పౌష్టిక ఆహారాన్ని అందించి హాస్టల్ వసతి ఉన్న విద్యార్థినీలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుందని అన్నారు. విద్యార్థినీలు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకొని రాబోయే భావితరాలకు బంగారు బాటలు వేస్తారని పాఠశాల హెచ్ఎం అంబమ్మ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయినిలు సువచల రేణుక మార్తమ్మ విజయ్ కుమారి అంకమ్మ విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లో విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శన



**ఆలూరు,డిసెంబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అరికెర డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పేరెంట్స్ కమిటీ 3.0 సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఎదుట విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం అరికెర అంబేద్కర్ గురుకులంలో స్పెషెల్ అధికారి పీ.ఆర్.డి. ఈ.బాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌లో వారు మాట్లాడుతు విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. సైన్స్, ఆర్ట్స్ రంగాలలో రాణించిన విద్యార్థులు తమ విజ్ఞాన ప్రదర్శన పేరెంట్స్ ముందు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ మనోరాజు, ఉపాధ్యాయులు నరసింహులు, బాలచంద్ర, మురళీ, అచ్చయ్య, సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తు




**బనగానపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్తః** ఉన్నత చదువులు చదవడం ద్వారా బంగార భవిష్యత్తు లభిస్తుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. పట్టణంలోని మంగళవార పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి అధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు బీసీ రాజారెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో విద్యను అభ్యసిస్తే సాధించలేనిది ఏది లేదన్నారు. అడపిల్లలకు చదువు ఎంతో అవసరమని వారు చదువులో ఎప్పుడు ముందుడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. సెల్‌ఫోన్‌లు మంచికు చేడుకు ఉన్నాయన్నారు. మంచికోసం ఉపయోగించాలన్నారు. తల్లిదండ్రులు కూడ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వారి నడవడికలను నిరంతరం గమనిస్తు క్రమశిక్షణతో పెరిగేలా చూడాలన్నారు. పిల్లలకు చదువు బాగా రావాలనే సదుద్దేశంతోనే ఉపాధ్యాయులు తప్పుచేసిన పిల్లలను మందలిస్తుంటారని అంతమాత్రాన పిల్లల చెప్పుడు మాటలు విని తల్లిదండ్రులు ఏదో జరిగిందని ఉపాధ్యాయులపై దండయాత్రకు రావడం సరికాదన్నారు. ఉపాధ్యాయుల బృందం బీసీ రాజారెడ్డిని శాలువ కప్పి పూలమాలలతో సత్కరించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కస్తూర్భా బాలికల విద్యాలయంలో తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం

**ఆలూరు,డిసెంబరు 5,ప్రభాతవార్త:** మండల కేద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం తల్లిదండ్రుల ఆఆత్మీయ సమ్మేళనం ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కమిటీ చైర్మన్, తహాసిల్దార్ శోభ సువర్ణమ్మ, ఎంఈవో కోమలాదేవి హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా అమలు చేస్తున్న 3.0 కార్యక్రమం దాని లక్ష్యాలు, విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపరచడంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమో స్పష్టం చేశారు. పాఠవాలలో లభిస్తున్న సౌకర్యాలు, విద్యార్థుల భద్రత శ్రేయస్సు వంటి అంశాలపై వారు ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ భూపేష్, పాఠశాల కమిటీ చైర్మన్ రామకృష్ణ, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.



# కష్టపడిగాకుండా..ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్..!

- ఎంఈఓ -2 కబీర్‌సాబ్





**హొళగుంద, డిసెంబరు05, ప్రభాతవార్త;** పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఎంఈఓ-2 కబీర్‌సాబ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలకేంద్రమైన హొళగుందలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మెగా పేరెంట్స్-టీచర్స్ ఆత్మీయ సమాశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ విజయలలిత, డిప్యూటీ తహసీల్దార్ ముకుందరావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ద్వారకానాథ చారి, వైస్ చైర్మన్ భర్త వరాల వీరేష్, టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, టీడీపీ సీనియర్ నాయకులు రాజా పంపన్నగౌడ్, పంపాపతి, ఎర్రిస్వామి, నాయకులు మిక్కిలినేని శ్రీనివాసులు, బీజేపీ నాయకులు చిదానంద, ప్రసాద్, దుర్గాప్రసాద్, సీబీఎస్ ఆర్మీ మోయిన్, వలీలు పాల్గొన్నారు. వీరికి విద్యార్థులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతిఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యతో ఏదైనా సాధించవచ్చున్నారు. విద్యార్థులు తమ విద్యా జీవితంలో గురువులు, పెద్దలను గౌరవిస్తూ సమాజంలో ముందుకెళ్లాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే పాఠశాలలో గురువులు చెప్పిన పాఠాలను చక్కగా అర్థం చేసుకుని ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య గురించి వివరించారు. ఆయా తరగతుల ఉపాధ్యాయులు ప్రోగ్రెస్ రికార్డులను అందించారు. అలాగే గురువులు నాణ్యమైన సలహాలు, సూచనలు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకెళ్లాలన్నారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారన్నారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాలల రూపు రేఖలను మార్చి విద్యావ్యవస్థకు పెద్ద పీట వేశారన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం యూనిష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**- కస్తూర్బా పాఠశాలలో...**

మండలకేంద్రమైన హొళగుందలోని కేజీబీవీ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెగా పేరెంట్స్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఎస్ఓ దివ్యభారతి, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినీలు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలన్నారు. తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. ఇంటర్మీడియెట్‌లో రెండు సంవత్సరాల పాటు క్రమశిక్షణతో చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అధ్యాపకులు గోవింద్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, అధ్యాపకులు రమేష్, మల్లికార్జున, గోవింద్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిషత్తు ఉపాద్యాయుల మీదనే అదారపడిఉంది



**కోవెలకుంట్ల, డిశంబరు 5, ప్రభాతవార్త :** కొన్న తల్లిదండ్రుల తర్వాత గురువులే దేవుళ్లని విద్యార్థుల భవిషత్తు గురువుల మీదనే అదాంపడిందవని తహశీలుదారు పవన్‌కుమారరెడ్డి అన్నారు. శుక్రవారము స్థాని అంబేద్కరు గురుకుల పాఠశాలల్లో ప్రిన్సుపల్ కె.సౌభాగ్యలక్ష్మి అద్యక్షతన తల్లిదండ్రుల సమావేషము నిర్వహించారు. యస్ఐ మల్లికార్జునరెడ్డి, తహశీలుదారు పవన్‌కుమారరెడ్డి ఉపాద్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. తహశీలుదారు మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులు అయితే రెండవ గురువులు ఉపాద్యాయులని చెప్పారు వార చెడిపోవాలన్నా, మంచిగా జీవించాలని ఉపాద్యాయుల మీదనే అదారపడిందని చెప్పారు. కావున ఉపాద్యాయులు విద్యార్థులు పట్ల శ్రద్దపెట్టి విద్యను నేర్పాలని చెప్పారు.

## విద్యార్థుల ప్రతిభను అభినందించిన సొసైటీ చైర్మన్



**మంత్రాలయం, డిసెంబరు 5, ప్రభాతవార్త;** మాధవరం హైస్కూల్‌లో శుక్రవారం జరిగిన సైన్స్ అండ్ ఆర్ట్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి ఆదేశల మేరకు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు ప్రదర్శించిన మోడల్స్, సృజనాత్మకత ఆలోచనలు, సైన్స్ ప్రాజెక్టులు, పర్యావరణంపై అవగాహన కల్పించే పనులు చూసి చైర్మన్ అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గౌరవ సూచకంగా ప్రత్యేక బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని తెలియజేశరు. ప్రతి విద్యార్థి తనకు ఉన్న ప్రతిభను నిర్భయంగా ప్రదర్శించాలన్నారు. పాఠశాల సిబ్బంది, పేరెంట్స్, గ్రామ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా ఎఐటియుసి మహాసభ



**గూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలో శుక్రవారం ఎఐటియుసి మహాసభలు ఘనంగా జరిగాయి. ముందుగా కార్మిక సంఘాల కార్యకర్తలు డప్పు కళాకారులచే ప్రదర్శనలతో మారుమ్రోగించారు. పట్టణంలో నిర్వహించిన ప్రదర్శనలు ఎంతో అలరించింది. ప్రదర్శనలో కార్మిక సంఘాలు ఎఐటియుసి యూనియన్ జిందాబాద్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. జరిగిన మహాసభకు జిల్లా నేతలు హాజరయ్యారు. స్థానిక కార్మిక సంఘం కార్యాలయం ఎదుట జిల్లా నాయకులు మునియప్ప ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు ఎఐటియుసి జిల్లా అధ్యక్షులుగా శ్రీనవాసులు వ్యవహరించారు. ముఖ్య ఆహ్వానితులుగా జిల్లా సహాయ కార్యదర్శిగా లెనిన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.క్రిష్ణ, జిల్లా సమితి సభ్యులు బి.రాజు, డి.శేషు కుమార్‌లు పాల్గొన్నారు. జరిగిన సభల్లో కార్మిక సంఘం ప్రతినిధులు ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘం చట్టాలను అదోగతి పాలు చేసిందన్నారు. పాలక ప్రభుత్వాలకు కార్మిక సంఘాల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం కూడా జిల్లాల్లోని కార్మిక సమస్యలపై స్పందించడం లేదని దుయ్యబట్టారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై చిత్తశుద్ధిలేదన్నారు. అంతే గాక ఈ ప్రాంతంలో ఉన్న నీటి పారుదల సౌకర్యాలు ఉన్నా ప్రతి ఏటా సాగు నీటి ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సభల్లో కోడుమూరు తాలుకా ఎఐటియుసి అధ్యక్షులు బి.చిన్న రాముడు, నాగరాజు పాల్గొన్నారు.

## నేటి బాల బాలికలే రేపటి దేశ భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు



**ఆళ్లగడ్డ, డిసెంబరు 5, ప్రభాతవార్త:** నేటి బాల బాలికలే రేపటి దేశ భవిష్యత్తుకు మార్గనిర్దేశకులని అహోబిలం ప్రాధమిక ఆరోగ్యకేంద్ర మెడికల్ అఫీసర్ డా. స్వాతి అన్నారు. శుక్రవారం అహోబిలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శివకుమారి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. డా.స్వాతి మాట్లాడుతూ పిల్లలకు మొదటి గురువులు తల్లిదండ్రులని, పాఠశాలలో గురువులు, ఉపాధ్యాయులు విద్యతోపాటు క్రమశిక్షణ నేర్పుతారన్నారు. విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న క్రమశిక్షణ, విద్య భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించడం స్థిరపడటం జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు గ్రామాల్లో బాల్యవివాహాలు అరికట్టడంలో బాధ్యతగా వ్యవహారిస్తామని బాల్యవివాహాలు నివారణకు నిర్లక్ష్యం చేయక దగ్గరలోని పోలీస్ అధికారులకు, దగ్గరలోని అంగన్‌వాడీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇస్తామని ప్రతిజ్ఞ చేయించారు. హెచ్‌ఎం శివకుమారి, ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ అఫీసర్ వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు లేని సమాజం కోసం ముందడుగు వేద్దాం



**కొత్తపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్త:** బాల్య వివాహాలు లేని సమాజం కోసం ముందడుగు వేద్దామని స్పెషల్ అఫీసర్ చింతామణి, తహశీల్దార్ ఉమా రాణి అన్నారు. శుక్రవారం మండలంలోని కేజిబివి పాఠశాల నందు ముసలముడుగు, శివపురం జడ్పీ పాఠశాల నందు బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ అధ్వర్యంలో ఈకార్య క్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాచేయడం వల్ల బాలికల భవిష్యత్తు చిన్నాబిన్నం అవుతుందని బాల్యవివాహాలు ప్రోత్సహించేవారు అందరు శిక్షార్ములు అవుతారన్నారు. బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యసమస్యలు తలెత్తుతాయని అందరు ఒకటిగా ఉంటూ బాల్య వివాహాలు లేని ఆంధ్రప్రదేశ్‌ను చేసేందుకు కృషిచేయాలని విద్యార్థులతో కలిసి బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ప్రతిజ్ఞ చేశారు. కెజిబిపి ప్రిన్సిపాల్ కృష్ణాబాయి, అయా గ్రామాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అతి వేగం ప్రమాదకరం



**ప్యాపిలి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** వాహనదారులు అతి వేగంగా వెళ్లడం ప్రమాదకరమని సీఐ వెంకటరామిరెడ్డి అన్నారు. పట్టణ మెయిన్ రోడ్ లో వేగ నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్ల ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలని కోరారు. వాహనాల వేగాన్ని నియంత్రిం చేందుకు ప్రధాన కూడలిలలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడ వాహనాల వేగ నియంత్రణను పాటించాలని కోరారు. ఎస్సై మధుసూదన్, మైనారిటీ సెల్ నాయకులు ఖాజాపీరా, ఎస్ కే. వలీ, పట్టణ అధ్యక్షులు కొంగనపల్లి మధు, నాగేంద్ర, చల్ల అనుదీప్, సయ్యద్, అక్బర్ వలి పాల్గొన్నారు..

## అక్రమంగా తొలగించిన అంగనవాడి వర్కరు ఆయాను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని



**ఆదోని, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** అక్రమంగా తొలగించిన వర్కర్ ఆయను విధుల్లోకి తీసుకోవాలని తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆదోని ప్రాజెక్టు అంగన్వాడీ వర్కర్లు మహాధర్నా కార్యక్రమం చేయడం అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకటమ్మ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు, పిఎస్ గోపాల్ తిప్పన్న రామాంజనేయులు లక్ష్మన్న, వెంకటేష్, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు వరలక్ష్మి సరోజ వీరు మాట్లాడుతూ పది రోజుల కిందట వాతావరణం కాలుష్యం వల్ల అంగన్వాడి సెంటర్లో పిల్లలు అయితే అంగన్వాడి వర్కర్ ఆయా ది బాధ్యతని విధుల నుంచి తొలగించడం చాలా దారుణమని అన్నారు. రాజకీయ ఒత్తిడితో పై అధికారులు వర్కర్ల, ఆయాలను తొలగించి వీరి కుటుంబాలు రోడ్డున పడే విధంగా చేయడం చాలా దుర్మార్గమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారుల ద్వారానే సెలెక్షన్ కమిటీ విధుల్లోకి ఎంపికైన వారిని రాజకీయాలు సిడిపిఒ సీనియర్ అసిస్టెంట్ పైన పై అధికారుల వెంటనే చర్యలు తీసుకోవాలని మీరు ఇంకా చాలామందికి పర్మిషన్ చేసే విధంగా ప్లాన్ చేసే చేస్తున్నారని కావున వెంటనే పై అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## అక్రమణల నుండి హంద్రీ నదిని కాపాడాలి



**కర్నూలు విద్య, డిసెంబరు 5, ప్రభాతవార్త:** అక్రమణల నుండి హంద్రీ నదిని కాపాడి దానికి పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసరం మనందరిపై ఉందని మానవ శక్తి పరిశోధన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మన్సూర్ రెహమాన్ పేర్కొన్నారు. శుక్రవారం క్లస్టర్ యూనివర్శిటిలో అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం, హంద్రీనది దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే స్వచ్ఛందంగా హంద్రీనది కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. డా.మన్సూర్ రెహమాన్ మాట్లాడుతూ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లోనే ఉందని హంద్రీనదిని సైనికుల్లా కాపాడాలని సూచించారు. సహజన వనరులు అందరివని వాటిని కాపాడి భవిష్యత్తు తరాలకు అందిచాలన్నారు. డీన్ అక్తర్ బాను మాట్లాడుతూ హంద్రీనదిని పూర్వం హైంద్రావతి నది అని పిలిచేవారని చరిత్ర పుస్తకాల్లో ఉందన్నారు. డీన్ అక్తర్ మహమ్మద్ వాహిజ్ మాట్లాడుతూ నదిలోకి ప్రవేశించే మురుగునీటిని రాకుండా చేస్తే కొంతవరకు నది శుభ్రంగా ఉంటుందన్నారు. డా.వై రాజశేఖర్, డా.ఫా మీద బేగం, డా.దాలవాయి శ్రీనివాసులు, డా.నాగరత్న పాల్గొన్నారు.

## విద్య బుద్ధిని, జ్ఞానాన్ని పెంపొందిస్తుంది



**కొత్తపల్లె, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** ప్రతిఒకరిలో విద్య అనేది బుద్ధిని, జ్ఞానాన్ని పెంపొందిస్తుందని ఎంపీడివో మేరి, ఎంఈవో నాగరాజు అన్నారు. వారు శుక్రవారం మండలంలోని గోకవరం గ్రామంలో జడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ డేను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్య మాదరిద్రాన్ని పోగొడుతుందని తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రవర్తన చదువు ఎలా ఉంది అనే విషయాలను తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు చదువుకోవాలంటే చరవాణి, టివిలకు దూరంగా ఉంచాలన్నారు. తల్లిదండ్రులు ప్రతిరోజు ఒకగంట సమయం కేటాయించాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంగారం వెంకటరమణ, అనంతపురం ఐ మిత్ర విజన్ సెంటర్ డా.పులిపాటి గోపాల్ పాల్గొన్నారు. అదేవిధంగా ముసలముగు గ్రామంలో జడ్పీ పాఠశాల నందు ఎంఈవో-2 ఇనాయతుల్లా దుద్యాల జడ్పీపాఠశాల యందు ఎంపీపీ కుసుమలత, జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డి, హెచ్‌ఎం సుబ్బారెడ్డి, కొత్తపల్లి జడ్పీ పాఠశాల నందు తహశీల్దార్ ఉమారాణి, హెచ్‌ఎం రమణ, కెజిబివిలో ప్రిన్సిపాల్ కృష్ణాబాయి, విద్యార్థులు తల్లిదండ్రులు కలిసి మెగా పేరెంట్స్ టీచర్స్ డేను జరుపుకున్నారు. దీంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులతో ఈకార్యక్రమం నిర్వహించారు.

## కార్యకర్తలే పార్టీకి మూల స్థంబాలు



**పాములపాడు, డిసెంబరు 5, ప్రభాతవార్త:** టీడీపీ పార్టీలో కార్యకర్తలే పార్టీకి మూలస్థంభాలని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. పాములపాడు మండల కేంద్రంలో వివిధ గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ టీడీపీ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తలు ఉన్నారని ఇలాంటి కార్యకర్తలు ఏ పార్టీలో లేరన్నారు. పార్టీ అధినేత పిలుపునిస్తే తమ ప్రాణాలు సైతం తెగించి పార్టీ కోసం పనిచేసేవారున్నారని తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ఎన్నో సంవత్సరాల నుండి పార్టీ కోసం పనిచేసేవారికి పార్టీ ఎప్పటికి రుణపడి ఉంటుందని వారికి సముచిత స్థానం కల్పిస్తారని అన్నారు. అనంతరం వాడాల గ్రామానికి చెందిన శమంతకమణి కుటుంబానికి రూ.42,378ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. వేంపెంట గ్రామానికి చెందిన రొక్కం సుకుమార్ కుటుంబానికి రూ.40 వేలు అందజేశారు. రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు హరినాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, గోవిందు, స్వాములు, బాల మల్లేశ్వర్ రెడ్డి, శివశంకర్ స్వామి, రామకృష్ణ, రాము చౌదరి, రామస్వామి, రాముడు, రామసుబ్బమ్మ, నబి రసూల్, మల్లిఖార్జున, అంజి, లింగస్వామి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గ్రీవెన్స్‌కు 32 ఫిర్యాదులు



**పాములపాడు, డిసెంబరు 5, ప్రభాతవార్త:** పాములపాడు తహశీల్దార్ కార్యాలయం నందు శుక్రవారం ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈకార్యక్రమానికి నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు 32 ఫిర్యాదులు అందాయి. వాటిలో 11 రెవిన్యూ సమస్యలు అయితే మిగతావి వివిధ రకాల సమస్యలతో కూడిన వినతిపత్రాలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వాటిని తక్షణమే సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఎమ్మెల్యే అదేశించారు. వాటిలో కొన్ని ప్రధాన సమస్యలు రైతులు పండించిన మొక్కజొన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం నాయకులు స్వామన్న, వెంకటేశ్వర్‌రావు, బాలయ్య రంగస్వామి ఎమ్మెల్యేకు వినతి అందించారు. తుమ్మలూరు గ్రామ పంచాయితీ నుండి కృష్ణారావు పేట గ్రామ పంచాయితీ వేరచేయడంలో తుమ్మలూరు గ్రామవార్డులను కృష్ణారావు పేటలో కలుపకుండా తుమ్మలూరు గ్రామంలోనే ఉంచాలని ఎమ్మెల్యేకు నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు వినతి అందజేశారు. భానకచర్ల గ్రామంలో యూపీ స్కూల్ నుండి జడ్పీహెచ్‌స్కూల్ కావడంతో తరగతి గదుల కొరత ఉందని ఖాళీగా ఉన్న ఎస్‌ఆర్‌బిసి భవనాలు ఉపయోగించుకునేందుకు అనుమతి ఇప్పించాలని ఉప సర్పంచ్ నరసింహులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి అందించారు. స్పందించిన ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిశీలనలోఉందని త్వరలో కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. తుమ్మలూరు వార్డులను తుమ్మలూరులోనే ఉంచుతామని ఎలాంటి అందోళన వద్దన్నారు. భానకచర్ల స్కూల్ విషయంలో సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు 5, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం, పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## మిరప సాగులో తెగుళ్ల పరిశీలన



**హాలహర్వి, డిసెంబరు 5, ప్రభాతవార్త;** హాలహర్వి, చింతకుంట, గూళ్యం గ్రామాల్లో ఆలూరు ఉద్యానశాఖ అధికారిణి ఇంద్రాణి మిరప పంట పొలాల్లో తెగుళ్లను పరిశీలించారు. మిరపలో ప్రధానంగా ఎండుతెగులు, బూడిద తెగులు, ఆకుముడత ఉందన్నారు. మిరప ఎండు తెగులకు పంట మార్పిడి చేయకపోవడం, పొలంలో నీరు ఎక్కువగా నిలిచేలా ఉండడం వల్ల వ్యాపిస్తుందని తెలిపారు. నివారణకు కాపర్ యాసిక్ క్లోరైడ్ మూడు గ్రాములు, అలాగే ప్లాంటమైసిన్ 0.5 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి వేరు మొదలు కాగా, తడిచేవిధంగా పోయాలన్నారు. 2 కేజీలు సూడోమోనస్ వంద కేజీల పశువుల ఎరువుతో కలిపి చల్లడం ద్వారా నివారించవచ్చున్నారు. బూడిద తెగులు చలి వాతావరణం వల్ల వస్తుందన్నారు. నివారణకు సల్ఫేర్ 3 గ్రాములు లేక మైక్లోబూతానిల్ 1 గ్రాములు లేక టెబుకానాజోల్, ట్రిఫ్ల్ స్ట్రోబిన్ ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఆకుముడత వ్యాప్తికి కారణమైన రసం పీల్చే పురుగులు నివారణకు పసుపు రంగు అట్టలు, తెల్లదోమకు నీలం రంగు అట్టలు పెట్టుకోవాలన్నారు. దీని ద్వారా పురుగు మందుల ఖర్చు కొంతవరకు తగ్గించుకోవచ్చున్నారు. హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు రాజునాయక్, మనోజ్ఞ, వైష్ణవి, సురేంద్ర, రైతులు శంకరమ్మ, శేఖర్, కరువ సిద్ధప్ప, వన్నూరప్ప పాల్గొన్నారు.

## రాయల్ చెరువు నుండి సాగు నీరు విడుదల..!



**పెద్దకడుబూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నతుంభళం గ్రామంలో రాయల చెరువు నుండి రబీ పంటకు సాగునీటిని శుక్రవారం నీటి సంఘం అధ్యక్షుడు చాకలి నారాయణ టిడిపి నాయకులు వీరేష్ గౌడ్ లు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారుల ఆదేశాల మేరకు చెరువు కింద ఉన్న 1050 ఎకరాలకు సాగునీటిని అందించడం జరుగుతుందని రైతులు నీటి ని అనవసరంగా వృధా చేయకుండా అవసరం మేరకే వాడుకోవాలన్నారు. చంద్రశేఖర్ చాకలి చంద్ర మాల రవి వర్క ఇన్స్పెక్టర్ ఖాజా గులాం నభీ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు సత్వర న్యాయం అందిస్తాం



**వెల్దుర్తి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారవేదికతో సత్వర న్యాయం అందిస్తామని ప్రత్యేక విద్యుత్ ఆదాలత్ ఛైర్‌పర్సన్, రిటైర్డ్ జడ్జి వి.శ్రీనివాసఆంజనేయమూర్తి అన్నారు. కర్నూలు జిల్లాలోని మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలో జాతీయరహదారి ప్రక్కన ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శుక్రవారం కర్నూలుటౌన్, కర్నూలు రూరల్, క్రిష్ణగిరి, వెల్దుర్తి, కల్లూరు మండలాలలకు సంబంధించి ఈ పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో వెల్దుర్తిలో శాశ్వతబిల్లుల కేంద్రం ఏర్పాటుచేయాలని, ఎస్సీ కాలనీలో ఇళ్లపై విద్యుత్‌తీగలు వేలాడుతున్నాయని వినియోగదారులు వినతిపత్రం ఇచ్చారు. వెల్దుర్తి, కర్నూలు, కల్లూరు మండలాల పరిధిలో ఇనుప విద్యుత్ స్తంభాలు మార్చాలని విన్నవించారు. కర్నూలు ఎస్ఈ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతుల సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంతో సబ్సిడీపై సోలార్‌ను ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. దీంతో మీకు విద్యుత్ బిల్లు తక్కువ రావడమే కాకుండా మీకు ఆదాయం వస్తుందన్నారు. పరిష్కారవేదిక సభ్యులు మధుకుమార్, శ్రీనివాసబాబు, విజయలక్ష్మీ, ఎస్ఏఓ చిన్న రాఘవులు, డిఈ శేషాద్రి, ఏడి సుబ్బన్న, వెల్దుర్తి ఇంచార్జ్ ఏఇ వెంకటేశ్వర్లు, సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు, మాజీ జడ్పీటిసి ఐజయ్య పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్‌కి వర్చువల్‌గా హాజరైన ఈగల్ ఐజీ



**దేవనకొండ, డిసెంబరు 5, ప్రభాతవార్త;** మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో వర్చువల్‌గా గ్రామ దత్త పుత్రుడు, ఐపీఎస్ అధికారి అయిన ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ హాజరయ్యారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. పిల్లలందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. పదో తరగతిలో మెరుగైన ఫలితాలను సాధించేందుకు విద్యార్థులు సంకల్పంతో ముందుకెళ్లాలన్నారు. వలస సమసయలు లేకుండా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను నిరంతరం పాఠశాలకు పంపాలన్నారు. చదువు ద్వారా జీవితంలో గొప్ప స్థాయికి ఎదగొచ్చన్న విషయాన్ని వివరించారు. పాఠశాల హెచ్‌ఎం ప్రశాంతి, పూర్వపు హెచ్‌ఎం రామరాజు, రామజ్యోతి, మేనేజర్ బి.నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆదోనిలో డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్..



**ఆదోనిలీగల్, డిసెంబరు 5, ప్రభాతవార ;** జిల్లా న్యాయసేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి సూచనల మేరకు ఆదోనిలోని కోర్టు ఆవరణలో డిసెంబర్ 13న చేపట్టే జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని రెండవ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ, జిల్ల న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి తెలిపారు. శుక్రవారం జాతీయ లోక్అదాలత్ విజయవంతంపై పోలీసులతో సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న రాజీ కాదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించడానికి కృషి చేయాలని, అలాగే కేసులను రాజీ చేయడానికి కొన్ని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రాజీ ద్వారా ఎక్కువ కేసులను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ కలిసిమెలిసి పని చేసి ఈ జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. న్యాయవాదులతో సమావేశం నిర్వహించి, వారు కక్షిదారులతో మాట్లాడి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకునేందుకు తమవంతు కృషి చేయాలన్నారు. న్యాయమూర్తులు యజ్ఞ నారాయణ, అర్చన, సుభాష్, శ్రీవల్లి పాల్గొన్నారు. అనంతరం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి సబ్ జైలును సందర్శించి, జైలులో ఖైదీల వసతులను, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, జైలు విజిటింగ్ న్యాయవాది ఆనంద్, జైలు సూపరింటెండెంట్ నజీర్ అహమ్మద్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా పేరేంట్స్‌డే వేడుకలు

**గూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** గూడూరు మండలంలోని 23 పాఠశాలల్లోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలల్లో విద్యార్థులు తల్లీదండ్రులు ప్రత్యేక ఆహ్వానితులుగా హజరయ్యారు. పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన ఆట పాటలు ఎంతో అలరించాయి. అంతేగాక పాఠశాలలో అద్యాపక బృందం ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఎంఇవో సునీలమ్మ, ఎంపీపీ, ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాద్యాయులు, అద్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలి



**ఆదోనిలీగల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త ;** విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలి మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలలితమ్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన మెగా పేరెంట్స్ డే నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలన్నారు. ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించిందన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. పిల్లలు బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలన్నారు. చదువు యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివజ్యోతి, విజయభాస్కర్, ప్రసన్న, మహబూబ్, సుభాని, నాగార్జున, నరసింహులు, శివకుమార్, రమేష్‌నాయక్, విజయ్‌మోహన్‌తో పాటు బీజేపీ నాయకులు మధుసూదనశర్మ, టీడీపీ నాయకులు మహమ్మద్‌బాషా, నూర్జహాన్, పరశురాం పాల్గొన్నారు.

# విద్యతో గుర్తింపు మంచి భవిష్యత్ లభిస్తుంది : జిల్లా జాయింట్ కలెక్టర్

- వెల్దుర్తి బాలికల ఉన్నతపాఠశాల మెగా పేరేంట్స్ మీటింగ్‌లో పాల్గొన్న జెసి నూరుల్ ఖమర్...



**వెల్దుర్తి, డిసెంబర్5, ప్రభాతవార్త :** విద్యతో గుర్తింపు మంచి భవిష్యత్ లభిస్తుందని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ విద్యార్థినీలకు సూచించారు. కర్నూలు జిల్లాలోని వెల్దుర్తి పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో హెచ్‌ఎం చంద్రావతి, విద్యాకమిటీ ఛైర్మెన్ రాజేష్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ కమిటీ సమావేశానికి జెసి నూరుల్ ఖమర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన పాఠశాల ప్రాంగణంలోకి రాగానే తెదేపా సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, ఎంఇఓ ఇందిర, హెచ్‌ఎం చంద్రావతి, ఛైర్మెన్ రాజేష్, ఉపాధ్యాయులు పూలబోకే అందించి సాదరంగా ఆహ్వానించారు. విద్యార్థినీలు జెసికి ఘనసా ్వగతం పలికారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం గట్టిగా కృషిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం రూ.6 నుండి 8వేల రుపాయల వరకు ఖర్చు చేస్తుందన్నారు. తాను సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివే ఐఏఎస్‌గా ఎదిగానన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలను బాగా చదివించుకోవాలని, బాల్యవివాహాలు చేయరాదన్నారు. ముందుగా జెసి పాఠశాలలో నీటివసతి, టాయిలెట్‌లు, వంటగదిని పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థినీలతో మాట్లాడారు. తల్లితండ్రులతో జెసి మాట్లాడారు. విద్యార్థినీలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని గురుకుల, జ్యోతి బాపూలే, కెజిబివి పాఠశాలలతో పాటు మండలంలోని ప్రభుత్వపాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సుంకన్న, తెదేపా సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఎంపిడిఓ సుహాసినమ్మ, బిజెపి మండల నాయకురాలు శాంతి, ఎంఇఓ ఇందిర, హెచ్‌ఎం చంద్రావతి, ఛైర్మెన్ రాజేష్, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ లక్ష్మీప్రసూన, షాకీరాబేగం, విద్యాకమిటీ ఛైర్మెన్‌లు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు

: డిసెంబర్ 20 లోపు తాగునీటి వనరుల మరమ్మతులు

: సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపాలి




**కర్నూలు, డిసెంబర్ 05, ప్రభాతవార్త :** వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంబంధిత శాఖలను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఇరిగేషన్, హంద్రీనీవా, మున్సిపల్, డిపిఓ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో తాగునీటి సరఫరా అంశంపై నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఈ సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చేతిపంపులు, పైప్లైన్ల లీకేజీలు, బోర్లు, రక్షిత నీటి పథకాలు వంటి తాగునీటి వనరులకు సంబంధించిన మరమ్మతులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే, అవన్నీ డిసెంబర్ 20లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపేందుకు ఇరిగేషన్ ఎస్‌ఈకి సూచనలు జారీ చేశారు. గ్రామపంచాయతీల పరిధిలోని చిన్నచిన్న నీటి పథకాల మరమ్మతులు పంచాయతీ నిధులతో చేయాలని, అధిక నిధులు అవసరమైన వాటికి అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని డిపిఓకు సూచించారు. కర్నూలు కార్పొరేషన్‌తో పాటు ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపాలిటీల్లో కూడా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపడం, పైప్లైన్ లీకేజీలు, బోర్ల మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. సుంకేసుల రిజర్వాయర్ మరమ్మతులు, దూదేకొండ వద్ద హంద్రీనీవా ప్రధాన కాలువ గట్టు మట్టికోత సమస్యలపై కూడా కలెక్టర్ సమగ్ర సమాచారాన్ని తీసుకున్నారు. అవసరమైన చోట చిన్న మొత్తాలతో పూర్తి చేయగల మరమ్మతులపై వెంటనే ప్రతిపాదనలు పంపాలని ఇరిగేషన్, హంద్రీనీవా ఎస్‌ఈలకు ఆదేశించారు. సమస్యలు పుట్టిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా ముందుగానే సమగ్రంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. టెలికాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ ఎస్‌ఈ బాలచంద్రారెడ్డి, హంద్రీనీవా ఎస్‌ఈ పాండురంగయ్య, డిపిఓ భాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మనోహర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత



**నంద్యాల, డిశంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లాపోలీసు సిబ్బంది సంక్షేమానికి మరియు వృత్తద్దిపరమైన సమస్యల పరిస్కారయు కొరకు పోలీసు సంక్షేమ దీవస్(గీవెన్సు డే)య అదిక ప్రదాన్యత కల్పిస్తున్నాము జిల్లా యస్‌పి సునీల్‌షేరాన్ అన్నారు. శుక్రవారము జిల్లా యస్‌పి కార్యాలచయంలో పోలీసుసంక్షేమ దీవస్ కార్యక్రమము యస్‌పి అద్యక్షతన నిర్వహించారు. ఈసందర్భముగా జిల్లా పోలీసు కార్యాలయంనకు వచ్చిన పోలీసు సిబ్బంది నేండి యస్‌పి స్వయంగా వినతులను స్వీకరించి వారి సమస్యలను సమగ్రంగా విచారించి వాటిపై తగు పరిస్కార చర్యలు తీసుకుంటున్నామని సిబ్బంది కి భరోసా కల్పించారు. యస్‌పి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికిఅదిక ప్రాదాన్యతనిస్తూ పోలీసు వెల్ఫేరేడే కార్యక్రమము నిర్వహించడము జరుగుతుందని సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసకుని పరిస్కరిస్తున్నట్లు చెప్పారు. పోలీసు విదుల్లోసిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యలను తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే ఈ దీవన్ లక్ష్యమని చెప్పారు.

## అక్రమ నిలువలపై వ్యవసాయ అధికారులు దాడులు



**ఎమ్మిగనూరు. డిసెంబర్ 05 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణం లోని ట్యాంక్ బండ్ రోడ్ లో ఉన్న శివ కిరణ్ ట్రేడర్స్, గంజెల్ల రోడ్ నందు క్రాంతి ఆగ్రో ట్రేడర్ల గోదములను తనిఖీ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి, మండల వ్యవసాయ అధికారి శివశంకర్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు దుకాణాలలో అనధికారికంగా విత్తనాలు నిలువ ఉంచి వ్యాపారం చేస్తున్నారని సమాచార మేరకు తనిఖీ చేశామున్నారు. విత్తన దుకాణము తనిఖీ లో భాగంగా మూడు రకాల కంపెనీలు అనగా పెన్నా సీడు, కోర్ సీడు మొక్క జొన్న, వరి టీ స్టెయిన్స్ విత్తనాలను అనధికారికంగా నిలువ ఉంచి వ్యాపారం చేస్తున్నార అని అందులో భాగంగా వారిపై 6తి కేసు నమోదు చేసి విత్తనాలను జప్తు చేసి జిల్లా అధికారులు కు సమాచారం నిమిత్తము జాయింట్ కలెక్టర్ పంపమన్నారు వారిని కోర్టుకి సమర్పించడం అయినది. వారి దగ్గర ఉన్న మొత్తం విలువ రూ 22 లక్షల ఇరువై రెండు వేల ఐదు వందల రూపాయలు నిల్వలు ఉన్నాయి. వ్యవసాయ విస్తరణ అధికారి నరసింహులు పాల్గొన్నారు.

## మెగా పీటీఏం కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీ సతీమణి




**కర్నూలు డిసెంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి :** నగరంలోని కే.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వ విద్యార్థి అయిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సతీమణి జయసుధ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదుకున్న కళాశాలకు ముఖ్య అతిథి గా రావడం ఆనందంగా ఉందన్నారు... చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, బాగా చదువుకుని తల్లితండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు..ఇక తన భర్త ఎంపీ తో మాట్లాడి కళాశాల అభివృద్ధి కి కృషి చేస్తానని ఆమె తెలిపారు...ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ లాలెప్ప,. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రభు చరణ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ చెన్నయ్య, కళాశాల వార్డెన్లు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులకు శిక్ష

- డీఎస్పీ హేమలత

**ఆదోనిక్రైమ్ డిసెంబరు05, ప్రభాతవార్త;** మైనర్లు డ్రైవింగ్ చేస్తే వారి తల్లిదండ్రులకు శిక్ష పడుతుందని ఆదోని డీఎస్పీ హేమలత హెచ్చరించారు. శుక్రవారం మైనర్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని అక్షర జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ హేమలత మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు వారు ఎవరూ వాహనాలను నడపరాదన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటించాలన్నారు. 18 ఏళ్లు నిండిన వారు లైసెన్సు పొంది వాహనాలను నడపవచ్చన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గమనించాలన్నారు. రోడ్డు ప్రమాదాల కట్టడికి పోలీసుశాఖ కృషి చేస్తోందన్నారు. ప్రజలు, వాహనదారులు పోలీసుశాఖకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ అబ్దుల్‌గౌస్, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కార్పొరేట్ స్కూళ్ళకు ధీటుగా..విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**పాములపాడు, డిసెంబరు 5, ప్రభాతవార్తః** ప్రైవేట్ స్కూళ్ళకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని పాఠశాలల యందు మెగా పేరెంట్స్ డే నిర్వహించారు. పాములపాడు, ఎఎన్ఆర్ జడ్పీహెచ్‌స్కూల్ నందు నిర్వహించిన ఉపాధ్యాయులు, పేరెంట్స్ ఆత్మీయసమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాటలు, నృత్యం, మంచి మాటలతో కూడిన కవితలను చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి విద్యార్థికి యూనిఫాం, బుక్స్, షూస్ అందించడం జరిగిందని మధ్యాహ్నభోజన పథకంలో మంచి మెను సన్నబియ్యం అందించడం జరుగుతుందని, తల్లికి వందనం కుటుంబంలో అందరికి ఇవ్వడం జరిగిందన్నారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు కూడబాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీచర్లతో పాటు తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులకు భోజనాలు స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ పద్మావతమ్మ, సొసైటి ఛైర్మన్‌లు జనార్ధన్‌రెడ్డి, గోవింద్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీలు హరినాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, టీడీపీ నాయకులు, స్వాములు, బాల మల్లేశ్వర్‌రెడ్డి, రాముచౌదరి, మాజీ సర్పంచ్ రామసుబ్బమ్మ, సురేష్, నబి రసూల్, శివశంకర్ స్వామి, వివిధ గ్రామాల నాయకులు, పేరెంట్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో సాగునీటి సమస్యలు పరిష్కరించండి

- గుండ్లకొండ దగ్గర స్లూయిస్‌ను ఏర్పాటు చేయాలి
- టీడీపీ ఇన్‌చార్జికి విన్నవించిన సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు



**దేవనకొండ, డిసెంబరు05, ప్రభాతవార్త;** మండలంలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న సాగునీటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకునేందుకు కృషి చేయాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బి.వీరశేఖర్, సర్పంచులు మహేశ్వర్‌రెడ్డి, రామప్పలు అన్నారు. ఈ మేరకు ఆస్పరిలో జరిగిన గ్రీవెన్స్‌లో వారు ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అధికారికంగా ప్రభుత్వం 46 వేల ఎకరాలకు నీరు ఇస్తామని చెబుతున్న పంట కాలువలు లేకపోవడంతో అంత లబ్ది రైతాంగానికి చేరడం లేదన్నారు. అనధికారికంగా రైతులు హంద్రీనీవా ప్రధాన కాలువల ద్వారా వ్యయ ప్రయాసాలతో డీజిల్ మోటార్లు పెట్టుకుని సాగునీరు ద్వారా పంటలు సాగు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. మండలంలో పంట కాలువల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని తెర్నేకల్-కరివేముల-కప్పట్రాళ్ల గ్రామాల మధ్యలో పెండింగ్‌లో ఉన్న ప్రధాన కాలువల పనులు పూర్తి చేయాలన్నారు. దాదాపు 11 చోట్ల స్లూయిస్ ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం గుండ్లకొండ దగ్గర మాత్రం గుర్తించలేదన్నారు. దాదాపు 10 నుంచి 12 గ్రామాలకు ఉపయోగపడే ఈ స్లూయిస్‌కు వెంటనే ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు అశోక్, సూరి, యూసుఫ్‌బాషా, మార్కండేయులు, పాండురంగడు, ఆయా గ్రామాల రైతులు, నాయకులు శేషగౌడ్, తెలుగు వీరన్న, కాశీంమన్న, రంగప్ప, రాజశేఖర్‌తో పాటు ఆయా గ్రామాల రైతులు 25 మంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై చొరవ తీసుకోవాలి

: రూ 1.20 లక్షల ఎంపీపీ నిధులతో ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి



**మంత్రాలయం టౌన్, డిసెంబరు05, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు పాఠశాల ల అభివృద్ధి కి చొరవ తీసుకోవాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కోరారు. శుక్రవారం మంత్రాలయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన తల్లి తండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి స్పెషల్ కలెక్టర్ అనురాధ తో పాటు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ముందుగా విద్యార్థుల గౌరవ వందనం తో స్వాగతం పలకగా అనంతరం పక్కనే ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి చిత్రపటం కు పూలమాలలు వేసి నమస్కారించారు. వేదిక పై ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మండల విద్యాధికారి మోహినుద్దీన్, ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరోభా శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్వానంగా ఉండేదని శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి ఆశీస్సులతో స్థలం కేటాయించడంతో ఇక్కడ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన నాడునేడు పథకం కింద నూతన పాఠశాల భవనం నిర్మాణం చేపట్టడం జరిగింది. అంతే కాకుండా తాగునీటి సమస్య ఉందని పలువురు విద్యార్థులు మా దృష్టికి తీసుకుని రావడంతో రూ 1. 20 లక్షల వ్యయంతో ఎంపీపీ వై. గిరిజమ్మ అమ్మ గారి నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించడం జరిగింది. అంతేకాకుండా భవిష్యత్తులో ఎప్పుడైన రాజకీయాలకు అతీతంగా తమ వంతు కృషి సహకారంతో పాటు అభివృద్ధి కి ముందుంటామని వారు అన్నారు. అదే విధంగా ఇదే పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు రాధమ్మ సెపాక్ తక్రా రాజస్థాన్ , అఖిల గట్కా (కర్ర యుద్ధం) పంజాబ్ లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని విద్యార్థినిలకు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామంజులు, వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాణంలో పునాదిరాళ్లు.. 'నేటి తరం విద్యార్థినులే'

- ప్రతి విద్యార్థి గోల్ పెట్టుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి..
- ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయంతోనే మరింత విద్యాభివృద్ధి..
- మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..




**కోసిగి, డిసెంబరు 5, ప్రభాతవార్త** నేటి నవ సమాజ నిర్మాణంలో నేటి తరం విద్యార్థులు పునాది రాళ్లులాంటి వారని, ముఖ్యంగా ప్రతి విద్యార్థి గోల్(లక్ష్యం)పెట్టుకునిఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయంతోనే విద్యాభివృద్ధి మరింత బలపడుతుందనిమంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి అన్నారు..మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో భాగంగా శుక్రవారంకోసిగిలోని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం. పరిమళాదేవి అధ్యక్షతన జరిగిన ఈ పిటియం సమావేశంలో ముందుగా స్కౌట్, గైడ్స్ విద్యార్థునీలతో స్వాగతం పలికించారు..అనంతరం పాఠశాల విద్యార్థులునులతో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు.. పాఠశాల పిడి.ఖలీల అహ్మద్ ఆధ్వర్యంలోమెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు..నేటి సమాజంలో ఆడపిల్లలు తమను తాము ఎలా రక్షించుకోవాలోతెలియజేసే విధంగా విద్యార్థినులు చేసిన విన్యాసాలు అందరిని ఆకర్షించాయి.. అనంతరం జరిగిన కార్యాక్రమంలో ఇంచార్జీరాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సమన్వయంతో పిల్లలపై దృష్టి సారిస్తే వారికి సద్బుద్ధిఅలవడడంతో పాటు ఉన్నత విద్యాభివృద్ది లభిస్తుందన్నారు..రాష్ట్ర ప్రభుత్వం అన్ని మౌలిక వసతులు, పుస్తకాలు నోటు పుస్తకాలు, దుస్తులు, టైలు, బ్యాగులు, షూస్‌లతో పాటు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవడం కోసం కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు మీరుఉన్నత ఉద్యోగాలతో స్థిరపడాలని ఆశీర్వాదించారు..విద్యార్థులు మంచిస్థాయికి వెళ్లాలంటే మంచి చదువులు చదివించే బాధ్యత ప్రతితల్లిదండ్రులపై ఉందన్నారు..ముఖ్యంగా జీవితంలో తల్లిదండ్రులను, చదువు చెప్పిన ఉపాధ్యాయులను, పుట్టి పెరిగిన ఊరును ఎట్టి పరిస్థితుల్లోనూ మరిచిపోకూడదని ఉద్బోదించారు..పిల్లలు చిన్నప్పుడే లక్ష్యాన్ని నిర్ధేశించుకుని ముందుకు సాగడం ద్వారా ఉజ్వలభవిష్యత్తును సొంతం చేసుకోవచ్చన్నారు.. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు పట్ల పూర్తి అవగాహనతో ప్రోత్సాహించాలని కోరారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయుడు రమణ సార్‌ను ప్రత్యేక ంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, ఎంపీడీవో ఇబ్రహీం, ఎంఈవో బాలయ్య, టీడీపీ మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి, మాజీ జెడ్‌పిటీసీ జక్కనగేని వెంకటేశ్వర్లు,, సీనియర్ నాయకులు మాణిక్యరాజు, వక్రాణి వెంకటేశ్వర్లు, జ్ఞానేష్, అరివిల్లి వీరేష్, హోటల్ వీరేష్, ఉప్పలపాటి అర్జున్, హోళగుంద కోసిగయ్య, సొట్టయ్య, పోతుల వీరారెడ్డి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..




## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కృషి

- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



**అవుకు రూరల్, డిసెంబరు 5, ప్రభాతవార్తః** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేరెంట్స్ 3.0లో కార్యక్రమంలో శుక్రవారం మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి బనగానపల్లె నియోజకవర్గం అవుకు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. అందులో భాగంగానే మెగా పేరెంట్స్ 3.0 అన్నారు. విద్యా వ్యవస్థపై బలాలు, బలహీనతలపై ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అవుకు మండల టీడీపీ అధ్యక్షులు ఉగ్రసేనా రెడ్డి, సీనియర్ నాయకులు చల్లా భాస్కర్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జీలు అరుణ్ నాయక్, మండల విద్యాశాఖాధికారి శ్రీధర్‌రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జగన్ వ్యాఖ్యలపైయాదవ-కురువ బీసీ వర్గాల ఆగ్రహం



**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 5 ప్రభాతవార్త** ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను"వాడు, వీడూ అంటూ సంబోధించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, నగరంలోని విశ్వేశ్వరయ్య సర్కిల్‌లో టీడీపీ బీసీ కురువ-యాదవ వర్గాల నేతలు జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమాన్ని డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ నేతృత్వం వహించారు. ఐఏఎస్ పి. కృష్ణయ్య, ఐపీఎస్ జెట్టి గోపీనాథ్‌లను అవమానించడం యాదవ వర్గాన్ని బాధించిందని నాయకులు పేర్కొన్నారు. వెంటనే వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ యాదవ్, ఎన్ వి ఎన్ రాజు యాదవ్, విజయలక్ష్మి, శ్రీనివాసులు, శ్రీరాములు యాదవ్, వెంకట సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి వివాహిత మృతి..

**కోసిగి, డిసెంబరు 5, ప్రభాతవార్త** కోసిగి మండలం దుద్ది గ్రామ పొలాల్లో ఉన్న వ్యవసాయ బావిలో పడి వివాహిత బోయ చింతమాను నాగమ్మ(19) మృతి చెందింది.. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన చింతమాను నరసింహులు అనే వ్యక్తితో వందగల్లు గ్రామానికిచెందిన మాలదాసరి నాగమ్మతో ఒకటిన్నర సంవత్సరం క్రితం వివాహమయింది.. కాగా నరసింహులు దుద్ది గ్రామ పరిధిల్లోనిఆరు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నా న్నాడు.. ఇందులో భాగంగానే శుక్రవారం ఇద్దరు భార్యభర్తలుపొలానికి వెళ్లారు..ఇద్దరు కలసి పొలానికి పురుగుల మందును కొట్టాలని మందును డ్రమ్ములో వేసుకుని నీటిని కలిపి కొడుతున్నారు. అయితే డ్రమ్ములో నీరు పోసుకునేందుకు మృతురాలు నాగమ్మ సమీపంలో వారి పొలంలోనే ఉండే వ్యవసాయ బావిలో నుండినీరు తీసుకొచ్చి డ్రమ్ములో వేస్తుండేది..కాగా ఈ క్రమంలో నీరు తీసుకునే సమయంలో మృతురాలు కాలుజారీ బావిలోకి పడింది..పొలంలో భర్త నరసింహులు తన భార్య ఇంకా రాలేదేని వెతుక్కుంటూ సంపు పక్కనే ఉన్న బావి దగ్గరకు రాగా బావిలో బిందెలుతేలాడుతున్నాయి.. తన భార్య బావిలో పడిందని అనుమానంతో నరసింహులు బావిలో దూకి వెతికగా మృతురాల నాగమ్మకనిపించకపోయే సరికి బయటికి వచ్చి గట్టిగా కేకలు వేయగా చుట్టు పక్కల పొలాల వారు వచ్చి బావిలో దూకి వెతకారు.. మృతురాలు నాగమ్మ నీటిలో మునిగి చనిపోవడంతో బయటకు తీసారు. దీంతో మృతురాలు నాగమ్మ ప్రమాదవశత్తు కాలు జారిప డిందా లేక ఇతర కారణాలుతో చనిపోయిందా అనే అనుమానంతో మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో దీనిపైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు..

## వైద్యం వికటించి బాలింత మృతి

- ఆందోళనకు దిగిన బంధువులు

**గూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త ః** గూడూరు మండలం పెంచికలపాడు గ్రామ సమీపంలో ఉన్న విశ్వభారతి ఆసుపత్రిలో వైద్యం వికటించి వెంకటలక్ష్మీ అనే బాలింత మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. సి.బెళగల్ మండలం సింగవరం గ్రామానికి చెందిన వెంకటలక్ష్మీ గత రెండు సంవత్సరాల కిందట కోడుమూరు మండలం వర్కూరు గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిపారు. వీరికి మొదటి ప్రసవంను పెంచికలపాడు విశ్వభారతి ఆసుపత్రిలో చేయించారు. శుక్రవారం మధ్యాహ్నం వైద్యులు ప్రసవంలో కష్టతరం కావడంతో ఆ మహిళకు సిజేరియన్ చేసి ఆడబిడ్డ ప్రసవించేలా చేశారు. అయితే ఆ తరువాత వైద్యం వికటించి మరో గంటలో ఆ బాలింత మృతి చెందింది. దీంతో ఆగ్రహం చెందిన మృతురాలు బంధువులు ఆగ్రహం చెంది వైద్యులపై తిరగబడ్డారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న కె.నాగలాపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరి పరిస్థితిని సమీక్షించారు. ఆ తరువాత పోలీసుల జోక్యంతో ఆందోళనాకారులు శాంతించారు.